COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం :

విజయవాడ,
తేది: 14 అక్టోబర్, 2017.

## విద్యార్థుల ఆత్మహత్యలు ఆందోళనకరం

విద్యాసంస్థల్లో యాజమాన్యాల ఒత్తిడిని తట్టుకోలేక రాష్ట్రంలో నిన్న ఒక్కరోజే ఐదుగురు విద్యార్థులు ఆత్మహత్య చేసుకోవడం ఆందోళన కలిగిస్తున్నది. కుటుంబ సమస్యలు, ప్రేమ వైఫల్యాలవల్లే విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని విద్యామంత్రి ప్రకటించడాన్ని రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. ఆత్మహత్యలకు బాధ్యులైన యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియో చెల్లించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

ర్యాంకుల కోసం ప్రయివేటు విద్యా సంస్థల మధ్య అనారోగ్యకర పోటీవల్ల విద్యార్థులను కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు తీవ్రమైన ఒత్తిడికి గురిచేస్తున్నాయి. ఒత్తిడిని, వేధింపులను తట్టుకోలేక విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ప్రభుత్వం వేసిన కమిటీలే చెబుతున్నాయి. కమిటీలు పరిష్కార మార్గాలను సూచించాయి. అయినా రాష్ట్ర ప్రభుత్వం ఆ సూచనలు అమలు చేయటంలో పూర్తిగా విఫలమైంది. పైగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రే నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న 190 ప్రయివేటు విద్యాసంస్థలకు నోటీసులు అందించామని ప్రకటన చేయడం బాధ్యతారాహిత్యం. అనుమతి లేకుండా నిర్వహిస్తున్న సంస్థల్లో సాక్షాత్తు రాష్ట్ర మంత్రికి చెందినవి కూడా వుండడం రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధిని ప్రశ్నిస్తున్నది. నిబంధనలకు విరుద్ధంగా విద్యాసంస్థలను నడుపుతున్న యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, అనుమతిలేని విద్యాసంస్థలను మూసివేయాలని డిమాండ్ చేస్తున్నాం.

పరిస్థితిని చక్కదిద్దడానికి తీసుకోవలసిన చర్యలపై విద్యావేత్తలు, మేధావులు, ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాలు మరియు రాజకీయ పార్టీలతో ప్రభుత్వం చర్చించాలని కోరుతున్నాం.

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి